క్లుప్తంగా

గ్రూప్ -1 ర్యాంకర్ తేజస్విని రెడ్డికి సన్మానం



హన్మకొండ: గ్రూప్ -1 ర్యాంకర్ జిన్న తేజస్విని రెడ్డిని హనుమకొండ గాంధీనగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి సన్మానించారు. హనుమకొండ విద్యానగర్‌కు చెందిన తేజస్విని రెడ్డిని, ఆమె తల్లిదండ్రులు హేమలత, విజయ్‌పాల్ రెడ్డికి కాలనీ కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి, కమిటీ బాధ్యులు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అభినందనలు తెలిపారు.

కాజీపేట రైల్వే జంక్షన్‌కు అన్యాయం చేస్తే పోరాటమే



కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్‌ను నిర్వీర్యం చేయడానికి కొంతమంది అధికారులు చేస్తున్న కుట్రపూరిత వ్యవహారాలను తిప్పి కొట్టడానికి, ప్రజా ఉద్యమాలు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సీపీఎం నేత ఎం.చుక్కయ్య హెచ్చరించారు. కాజీపేట మండల పార్టీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రం ఏర్పాటును అడ్డుకోవడం కోసమే క్రూలింకులను విజయవాడకు తరలిస్తున్న విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులు గుర్తించాలన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి పోరాటాలకు పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. సమావేశంలో మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, కారు ఉపేందర్, సంటి రవి, మదన్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ



కాజీపేట: కాజీపేట పట్టణంలోని 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణలో ఆదివారం సాయంత్రం పేద కుటుంబాలకు రంజాన్ కానుకలను కార్పొరేటర్ విజయశ్రీ పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ.నేహాల్ ఆధ్వర్యంలో పేదలకు చేయూతనందించారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి సయ్యద్ రజాలీ, బైరబోయిన కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాలో ఏర్పాట్ల పరిశీలన



హసన్‌పర్తి: హసనపర్తి మండల కేంద్రంలోని ఈద్గాలో సోమవారం జరగనున్న రంజాన్ పండుగ ఏర్పాట్లను స్థానిక ఎస్సై దేవేందర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఖలీల్, కోశాధికారి నయూమొద్దీన్, ఉపాధ్యక్షుడు ముజీబ్, సభ్యులు మసూద్, ముస్తాక్, అన్వర్, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఖిలా వరంగల్: వరంగల్ పెట్రోల్ బంక్ జంక్షన్ సమీపంలోని స్వగృహంలో పెద్దోజు నాగభూషణం (70) అనారోగ్య సమస్యలతో ఆదివారం మృతి చెందారు. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ఏపీటీఎఫ్‌ను బలోపేతం చేయడమే కాకుండా ఉపాధ్యాయ సమస్యలపై అనేక ఉద్యమాలు చేసిన మహనీయుడని పలువురు కొనియాడారు. పరామర్శించిన వారిలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నర్సింహారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కడారి భోగేశ్వర్, బెల్లంకొండ రమేష్, పూర్ణచందర్, వెంకటేశ్వర్లు, బండి కోటి ఉన్నారు.

కనిపించిన నెలవంక

- ముగిసిన ఉపవాస దీక్షలు
- సామూహిక ప్రార్థనలకు సిద్ధం
- నేడు ఈద్ - ఉల్ - ఫితర్

ఖిలా వరంగల్: త్యాగాలకు ప్రతీక అయిన రంజాన్ మాసంలో నెలరోజులు కఠిన నియమ నిష్టతో భక్తి శ్రద్ధలతో ముస్లింలు చేసిన ఉపవాస దీక్షలు ముగిశాయి. ఆదివారం సాయంత్రం నెలవంక దర్శమివ్వడంతో వారి మోములో ఆనందం వెల్లివిరిసింది. రంజాన్ సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సామూహిక ప్రార్థనల కోసం ఈద్గా ప్రాంగణంలో బల్దియా ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద ఖిలా వరంగల్ ఈద్గా ప్రాంగణంలో జరగనున్న సామూహిక ప్రార్థనలకు సుమారు 30వేలకు పైగా ముస్లింలు ప్రార్థనలు చేయనున్నారని, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటలకు సామూహిక ప్రార్థనలు ప్రారంభమవుతాయని, సకాలంలో ముస్లింలు చేరుకోవాలని ఈద్గా ప్రతినిధి ఎంఏ.జబ్బార్ కోరారు.

ఘనంగా ఉగాది వేడుకలు



మెట్టుగుట్ట ఆలయంలో పంచాంగ శ్రవణం



వరంగల్: పంచాంగ పుస్తకాల పంపిణీ



ఉగాది పురస్కారాలను అందజేసి సన్మానిస్తున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

మడికొండ: నగర వ్యాప్తంగా ప్రజలు ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కాజీపేట మండలం మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధన చార్యుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రాతఃకాల మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని ఆదివారం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు ఉగాది నూతన సంవత్సరం పంచాంగ పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణధికారి కే.శేషుభారతి, చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు సత్యనారాయణ శర్మ, మణిశర్మ, సాయిశర్మ, భక్తులు అద్దెంకి సురేష్, నర్సింహ పాల్గొన్నారు. వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు అనుముల నవీన్‌శాస్త్రి, కేసరి, శ్రీకాంత్, చైర్మన్ కల్లెపు నరేష్, భక్తులు పాల్గొన్నారు.

గోవిందరాజుల గుట్టపై..

వరంగల్ చౌరస్తా: గోవిందాద్రి కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తుల ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి మిట్టపల్లి భాస్కర్, ఆలయ అర్చకులు లక్ష్మణస్వామి, మణికంఠ వరుణ్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, సంతోష్, పవన్, జగన్నాథ వెంకటేశ్వర్లు, అర్చకులు, స్థానికులు చింతాకుల సునీల్, నల్ల సత్యం, ఓడపల్లి శ్యామ్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ శివాలయంలో..

వరంగల్: ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గ కాశీ విశ్వేశ్వరాలయంలో విశ్వావసు నామ సంవత్సర ప్రచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు కక్కిరేణి రవీంద్రనాథ్ శర్మ, గుండేటి రజనీకుమార్, మార్త సందీప్, అంకం కళ్యాణ్, మార్త మోహన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుండేటి నరేంద్రకుమార్, కృష్ణమూర్తి, బయ్యస్వామి, దూపం సంపత్, అకిన వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, తదితరులు పాల్గొనగా ప్రతాపగిరి గోవర్ధన్ 100 పంచాంగాలను పంపిణీ చేశారు.

హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో..

కాజీపేట అర్బన్: సమాజానికి విశిష్ట సేవలందించిన వ్యక్తులకు ఉగాది పండుగ సందర్భంగా సన్మానించడం ఆనందంగా ఉందని మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం విశ్వావసు నామ సంవత్సర తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా నగర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురిని ఘనంగా సన్మానించారు.

ఆర్యవైశ్య భవనంలో..

ఖిలా వరంగల్: శివనగర్ ఆర్యవైశ్య భవనంలో సంఘ అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి, పూజారి రామమూర్తి శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు హాజరై పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. పడమరకోట జంక్షన్‌లో స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివనగర్ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రధాన పూజారి కొండపాక వెంకటేశ్వర్ల చార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో కలశ పూజ చేశారు. అలాగే, లలితాదేవి అమ్మవారిని అలంకరించి కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఆదివారం పంచాంగ శ్రవణం నిర్వహించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పురోహితుడు దహగం రమేష్ శర్మ పంచాంగ పఠనం చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి మండల కేంద్రంలోని వివిధ ఆలయాల్లో పురోహితులను బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు.

మెపా కార్యాలయంలో..

హన్మకొండ: హనుమకొండలోని మెపా కార్యాలయంలో ఉగాది వేడుకలను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్, కార్యదర్శి బ్యాండు చిరంజీవి, నాయకులు పాల్గొన్నారు.

కొత్తవాడలో ఉగాది కవి సమ్మేళనం

రామన్నపేట: కొత్తవాడలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో కృష్ణవేణి కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించినట్లు కళా సమితి అధ్యక్షుడు వట్నాల శ్రీనివాస్ తెలిపారు.



ఖిలా వరంగల్: శివనగర్ ఆర్యవైశ్య భవనంలో..



హసన్‌పర్తి: పురోహితులను సన్మానిస్తున్న నాయకులు



హన్మకొండ: మెపా కార్యాలయంలో ఉగాది పచ్చడి సేవిస్తున్న అసోసియేషన్ నాయకులు

పాత సిగ్నల్ పోల్స్‌ను తొలగించరూ!

వలు జంక్షన్లలో రెండేసి సిగ్నల్ పోల్స్
ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు



ఎంజీఎం కూడలిలో కొత్తగా ఏర్పాటు చేసిన సిగ్నల్ పోల్‌కు అడ్డుగా ఉన్న పాత సిగ్నల్ పోల్

రామన్నపేట: నగరంలోని కొన్ని ముఖ్యమైన జంక్షన్ల వద్ద రెండేసి ట్రాఫిక్ సిగ్నల్ పోల్స్ ఉన్నాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త సిగ్నల్స్ వ్యవస్థ ఏర్పాటు కోసం ఒప్పందం చేసుకున్న సదరు కాంట్రాక్టర్.. కొత్త సిగ్నల్ పోల్స్ వేసి, పాత పోల్స్‌ను అలానే వదిలేశాడు. దాంతో నూతన సిగ్నల్ పోలస్ని ముందు పాత పోల్స్ ఉండడంతో సిగ్నల్ కనిపించడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లోని ఎంజీఎం, పోచమ్మమైదాన్, పోస్టాఫీస్ జంక్షన్లలో కొత్త సిగ్నల్ పోల్స్ ఏర్పాటు చేసి ఏడాది గడుస్తున్నా ఇంకా పాత పోల్స్‌ను అలాగే వదిలేయడం గమనార్హం. పాత సిగ్నల్ పోల్స్ తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం



ఉత్సవాలను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌శర్మ

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణలోని అభయాంజనేయ స్వామి దేవాలయలో ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరామనవమి ఉత్సవాలను ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ ప్రారంభించారు. అభయాంజనేయుడికి భక్తుల కోలాహలం మధ్య అభిషేకం, సింధూర లేపనం, ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం ఆలయంలోని సీతారామచంద్ర స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ వేడుకలకు శ్రీకారం చుట్టారు. పండితులు గణపతి పూజ, నవగ్రహారాధన, కలశ స్థాపన చేశారు. ఏప్రిల్ 6న ఆలయ ఆవరణలో జరగనున్న సీతారాముల కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని శ్రీనివాస్ శర్మ కోరారు. కార్యక్రమంలో పండితులతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

8వ షెడ్యూల్‌లోకి గోర్‌బోలి భాష



క్షీరాభిషేకం చేస్తున్న ఆదివాసీ కాంగ్రెస్, లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు

హన్మకొండ: లంబాడీల మాతృభాష గోర్‌బోలిని 8వ షెడ్యూల్‌లు చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ఆదివాసీ కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్, లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకుడు తేజావత్ బెల్లయ్య నాయక్ చిత్రపటాలకు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవీందర్ నాయక్ మాట్లాడుతూ గోర్‌బోలి భాషకు గుర్తింపు, గౌరవం తీసుకువచ్చేలా తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మకమన్నారు. ఇది భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 40 లక్షలు, దేశంలోని 15 కోట్ల మంది బంజారాలకు సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్, లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు వినోద్ లోక్‌నాయక్, తిరుపతి నాయక్, సునీల్‌నాయక్, రాథోడ్ పాల్గొన్నారు.

పాస్టర్ కుటుంబానికి న్యాయం చేయాలి



వరంగల్: అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న క్రిస్టియన్లు



హసన్‌పర్తి: కొవ్వొత్తులు వెలిగించి ప్రదర్శన నిర్వహిస్తున్న క్రిస్టియన్లు

వరంగల్: ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని సీబీసీ, బేతన్యా, మన్నా, బేతస్థ బాప్టిస్ట్ చర్చిల ఆధ్వర్యంలో శాంతి, నిరసన ర్యాలీలను ఆదివారం నిర్వహించారు. క్రిస్టియన్‌కాలనీ కాలనీ తెలంగాణ జంక్షన్ నుంచి వెంకట్రామా జంక్షన్ మీదుగా కాశిబుగ్గలోని అంబేడ్కర్ జంక్షన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీబీసీ సీనియర్ పాస్టర్ పుల్లా జగ్జీవన్ బాబ్జీ, బేతస్థ చర్చి సంఘ కాపరి కరుణ్ శ్రవణ్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతికి కారణాలను గుర్తించాలని కోరారు. ఎవరైనా దాడి చేసి హతమారిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జన్ను వివేక్, రాజ్‌కుమార్, జోషి, బ్రదర్ పిలిఫ్, జాకబ్, కొమ్మురాజు, పోలెపాక ప్రసాద్, సీతయ్య, విక్టర్, విల్సన్, మహిళలు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

హసన్‌పర్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ పగిడాల ప్రవీణ్‌కుమార్ ఆత్మ శాంతించాలని కోరుతూ రెండో డివిజన్ వంగపహాడ్‌లో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పాస్టర్ మృతిపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని పునరుత్థాన బాప్టిస్ట్ చర్చి, ఆర్సీపీ చర్చి ప్రతినిధులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చర్చి అధ్యక్షుడు తోట సుధాకర్, బొట్ల దయాకర్, దోమ కోర్నేల్, దోమ రాజు, పొన్నాల రఘు, చైతన్య యూత్ అధ్యక్షుడు ప్రకాష్, సభ్యులు రమేష్, డాక్టర్ రాజేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 4న పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సీఐ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జాబ్ మేళాలో పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిరుద్యోగులు తమ పేర్లను పోలీస్‌స్టేషన్ వాట్సాప్ నంబర్ 87126 85019 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. పేర్లు నమోదు చేసుకున్న వారికి త్వరగా టోకెన్ ఇచ్చే విధంగా ఆత్మకూరు పోలీసులు కృషి చేయనున్నట్లు సీఐ పేర్కొన్నారు.

శ్వేతార్క ఆలయంలో సప్తవర్ణాభిషేకం



ప్రత్యేక అలంకరణలో శ్వేతార్కుడు

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను అర్చకులు ఆదివారం నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్ఛరణలతో సప్తవర్ణాభిషేకాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో అర్చకులు సిద్ధి, బుద్ధి సమేత వినాయకుడికి నిత్య కల్యాణ వేడుకలు జరిపించారు. దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయ సమావేశ మందిరంలో ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అన్నపూర్ణ భవన్‌లో భక్తులకు మహాన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఎస్సై లవన్‌కుమార్, ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.


సమాజహితానికి పాటుపడడం అభినందనీయం



శిక్షకులను సన్మానిస్తున్న అంకితేకుమార్, నవీన్

వరంగల్: సమాజ హితం కోసం కాశిబుగ్గలోని వివేకానంద విద్య కేంద్రంలో సులక్ష్య సేవ సమితి పనిచేయడం అభినందనీయమని ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, నవలా రచయిత అంపశయ్య నవీన్ ప్రశంసించారు. సులక్ష్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మండువ సంతోష్ అధ్యక్షతన ఆదివారం జరిగిన 12వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడారు. ఉగాది పచ్చడిలో షడ్రుచులు ఎలా ఉంటాయో, జీవితంలో కూడా ఎత్తు పల్లాలు అలాగే ఉంటాయని, వాటన్నింటిని సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. సోషల్ మీడియా వల్ల యువత తమ మూలాల్ని మరచిపోయి సంస్కృతి, సంప్రదాయాలకు దూరం కావడం బాధాకరమని అన్నారు. నిబద్ధతతో ఏ బాధ్యత నిర్వహించినా అది సమాజ సేవే అని, దానికి ఏ పదవులూ అవసరం లేదన్నారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం ద్వారా తల్లిలాంటి తెలుగు భాష అంతరించిపోవడం శోచనీయమని వాపోయారు. అనంతరం వివేకానంద విద్య కేంద్రంలో పనిచేసే 15 మంది శిక్షకులను సన్మానించారు. కార్యక్రమంలో సాయి కిరణ్, వందేమాతరం విష్ణుచైతన్య, కోడం వినయ్, ప్రణీత్, వంశీ, సంతోష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిభా, ఉత్తమ పురస్కారాల ప్రదానం



గురుధామంలో ఉత్తమ ప్రతిభా పౌర పురస్కారాలు అందజేస్తున్న ట్రస్టీలు

వరంగల్: ఉగాది పండుగను పురస్కరించుకుని సమాజంలో సేవలు, ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురికి ప్రతిభ, ఉత్తమ పౌర పురస్కారాలను అందజేసినట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. ఆరెపల్లి సమీపంలోని సప్త గురుధామంలో గండ్లూరి రాజశేఖర్ సిద్ధాంతి ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం నిర్వహించి, శివానంద ఉత్తమ ప్రతిభ పౌర పురస్కారాలను గ్రహీతలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద వారికి కోసం 300పైగా ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించిన డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ, వేదం పాఠశాల ద్వారా వరంగల్‌లో వేద పారాయణాన్ని భావితరానికి కొనసాగించిన ఘనాపాటి నర్సింహామూర్తికి ఉత్తమ పౌర పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. గ్రూపు -1 ర్యాంకర్ జిన్నా తేజస్వినిరెడ్డికి శివానంద ఉత్తమ ప్రతిభా పురస్కారం ప్రదానం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ట్రస్టీలు సోమా రామయ్య, బండారు సాయినారాయణ, గందె ఉమాశంకర్, వెంకటరమణ, మాదారపు సదాశివుడితో పాటు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మతల్లి జాతర

- అధిక సంఖ్యలో తరలొచ్చిన భక్తులు
- మొక్కులు చెల్లించుకున్న మంత్రి సురేఖ
- ప్రత్యేక ఆకర్షణగా ఎడ్ల బండ్లు



పెద్దమ్మతల్లికి పూజ చేస్తున్న భక్తులు



బోనాలతో తరలివస్తున్న మహిళలు



క్యూలో ఉన్న భక్తులు



ఎడ్ల బండిపై వస్తున్న ప్రజలు

ఖిలా వరంగల్: విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పెద్దమ్మతల్లి జాతర ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. తూర్పుకోట ప్రాంతంలో చారిత్రక ప్రసిద్ధి చెందిన కాకతీయుల కాలం నాటి పెద్దమ్మతల్లి ఆలయంలో స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, పూజారి హంస పెద్దులు ఆధ్వర్యంలో దుర్గామాతకు ఉదయం శాస్త్రోక్తంగా అభిషేకాలు, అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకుని పూజలు చేశారు.

భారీగా తరలొచ్చిన ప్రజలు

నగరం చుట్టూ ఉన్న 20 గ్రామాల ప్రజలు ఎడ్లబండ్లు, కార్లు, ద్విచక్ర వాహనాలను వివిధ ఆకృతులతో అలంకరించి ఊరేగింపుగా ఆలయానికి సాయంత్రం చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, బోగి సురేష్, మత్స్యకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంగరబోయిన చందర్.. జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జాతరకు పోటెత్తిన భక్తులు

నగరంతోపాటు విలీన గ్రామాలు, పలు మండలాలకు చెందిన భక్తులు వందలాదిగా తరలివచ్చి పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం, రహదారులన్నీ భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఏసీపీ నందిరామ్ నాయక్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ సంగరబోయిన చందర్, బోగి సురేష్, నాయకులు అచ్చ విద్యాసాగర్, వీరేష్‌బాబు, సిరబోయిన వాసుదేవ్, మోలుగూరి ప్రమోద్, అర్షం రాంబాబు, సిరబోయిన శ్రీనివాస్, బొలుగొడ్డు శ్రీనివాస్, దూడయ్య పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో అభివృద్ధి చేస్తా

రూ.20 లక్షల నిధులతో కాకతీయల నాటి పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాయదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. తొలుత ఎడ్ల బండిలో ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఏప్రిల్ 6న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.

పూజారి శ్రీరాంశర్మకు ఉగాది పురస్కారం



ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు ప్రతాప్‌నగర్ కాలనీలోని నాగేంద్రస్వామి ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీరాంశర్మకు ప్రభుత్వం ఉగాది పురస్కారం ప్రకటించింది. ఈమేరకు హైదరాబాద్ రవీంద్ర భారతిలోని దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవంలో రెవెన్యూ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ శ్రీధర్ చేతులు మీదుగా శ్రీరాంశర్మ పురస్కారం అందుకున్నారు.